


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

గురువారం | 26 జూన్ 2025





# బ్రాండ్ ఒకటే... పార్టీలు రెండు...

## ఆవైపున ఉంటాం,, ఈవైపున ఉంటాం...

❁ అయోమయంలో క్యాడర్,,, ❁ తండ్రులది చరిష్మా,,,

❁ కొడుకుల ది తలోదారి,,, ❁ మరి క్యాడర్ ఎవరిని ఆదరించాలి,,,

ప్రస్తుతం రాజకీయాలలో కొత్త ట్రెండ్ నడుస్తుంది. ఒకే కుటుంబంలో లెజెండ్స్ కడుపున పుట్టిన కొంతమంది నాయకులు వేరువేరు పార్టీలో ఉంటూ తమ కుటుంబాన్ని నమ్ముకున్న కార్యకర్తలకు కన్ఫ్యూజన్ పుట్టిస్తున్నారు. అది ఎంతలా అంటే వారి తండ్రుల వెనుక నడిచిన వారు కొడుకులు వేరువేరు పార్టీలో కొనసాగుతుండడంతో మరి ఎవరికి ఓటు వేయాలో అర్థంగాక తలలు పట్టుకునే అంతగా,, ముఖ్యంగా ఇటీవల కాలంలో అయితే ఒకప్పుడు బలంగా ఉన్న కుటుంబాలు కూడా నేడు అధికారం కోసం రాజకీయాలలో కోసం ప్రత్యర్థులుగా మారుతున్నారు.

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
రాజకీయాలు శాశ్వత మిత్రులు ఉండరు శాశ్వత శత్రువులు ఉండరు అనే నానుడు ఉంది. అయితే ఇప్పుడు శాశ్వతంగా ఒకే కుటుంబంలో కలిసి ఉండే పరిస్థితి కూడా లేదని కొత్త వరవడిని ఇటీవల కాలంలో మనం చూస్తున్నాం. ఇందులో ప్రధానంగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబాన్ని చూస్తే ఆయన చరిష్మా, ఆయనకు ప్రజల్లో ఉన్న పలుకుబడి, ఆయన రాజకీయ చతురత ఇలా ఒకటేమిటి ఆయన అభిమానించే చాలామంది నాయకులు కార్యకర్తలు ఆయన మరణం తర్వాత ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. ఆయన కుటుంబ సభ్యులైన కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, కుమార్తె షర్మిలాకు అండగా నిలిచారు. అయితే ప్రస్తుతం వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ మిగతా 2లో

# ఉపాధి హామీలో మేతలు,,,

-పనిచేసే వారి కంటే పనికిరాని వారే అధికం,,,,

-ఇష్టారాజ్యంగా మస్టర్లు,,,,

-పథకం ఉద్దేశాన్ని మార్చివేసిన ఫీల్డ్ అసిస్టెంట్లు,,,

-మాయగాళ్లకు వరంగా మారిన ఉపాధి హామీ,,,

-మాయగాళ్ళ చేతుల్లో చిక్కుకొని మద్దతు పలుకుతున్న అధికారులు,,,,

-జూలై 1 నుండి ఉపాధి గోల్మాల్ వరుస కథనాలు సిద్ధం,,,

2లో



# ఆనైన్లో తప్పు - ఆఫ్లైన్లో ఒప్పు

## -సబ్ రిజిస్ట్రార్ల మాయాజాలం

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
కొద్ది సంవత్సరాలుగా భూముల విలువ అమాంతం పెరిగిపోతున్న నేపథ్యంలో ఆస్థుల రిజిస్ట్రేషన్లలో అవకతవకలు అధికమయ్యాయనే ఆందోళన సర్వత్రా నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ల పద్ధతి అక్రమార్కులకు మరిన్ని అవకాశాలు మిగతా 2లో





# బ్రాండ్ ఒక్కటే... పార్టీలు రెండు..



## బదిలీ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

### -ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

### -ప్రధానోపాధ్యాయురాలు చప్పిడి పద్మజ వెల్లడి

**సంబేపల్లి, మేజర్ న్యూస్ :** విద్యార్థుల భవిష్యత్ మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చప్పిడి పద్మజ అన్నారు. పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యా యులకు బుధవారం ఉదయం ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ బాధ్య తలను సక్రమంగా నిర్వర్తించిన పుడే సమాజంలో వారికి గుర్తింపు లభిస్తుందన్నారు. ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైనదని అందుకు అనుగుణంగా బోధన చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. అనంతరం పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సుధారాణి, రామలింగారెడ్డి లను దుశ్శాలువులతో, పూలమాలలతో జ్ఞాపికలను ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ పెంచలమ్మ, అమర్నాథరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 65 సంవత్సరాల వృద్ధులకు రేషన్ బియ్యం ఇంటికే

### -తహసీల్దార్ శివ కుమార్



**పీలేరు మేజర్ న్యూస్:** మండలము నందు 65 సంవత్సరములు పూర్తి అయిన వయోవృద్ధులు, మరియు వికలాంగులకు ప్రభుత్వము వారు ఇంటి వద్దనే నిత్యవసర సరుకులు చౌక దుకాణ డీలర్లు ద్వారా జూలై నెల సరుకులు 26-06-2025 నుండి 30-06-2025 లోపు పంపిణీ చేయుటకు నిర్ణయించడమైనది. ఈ సందర్భంగా తాసిల్దార్ శివకుమార్ మాట్లాడుతూ సంబంధిత సచివాలయ సిబ్బంది, రేషను డీలర్ల తో సమావేశము నిర్వహించి తగు సూచనలు జారీ చేశారు. సమావేశం సివిల్‌డిటి విజయ్ కుమార్, చౌక దుకాణ డీలర్లు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నపిల్లల వైద్యం కొరకు ప్రభుత్వ ప్రత్యేక వైద్య అధికారి బాధ్యతలు



**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాల నందు చిన్నపిల్లల వైద్యం కొరకు సుండుపల్లి ప్రభుత్వ వైద్యశాల లో డాక్టర్ దిలీప్ గుప్తా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిలీప్ గుప్త మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన సుండుపల్లి ప్రజలు చిన్నపిల్లల వైద్యం కొరకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని మండల కేంద్రమైన ప్రభుత్వ ఆసుపత్రి నందు చిన్న పిల్లల వైద్యులుగా బాధ్యతలు స్వీకరించానని మండల వ్యాప్తంగా ఉన్న చిన్నపిల్లలకు మెరుగైన వైద్యం అందించి పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంచడమే నా సంకల్పం అని ఉన్నారు. అలాగే చిన్నపిల్లల వైద్యం కొరకు ప్రభుత్వం డాక్టర్ దిలీప్ గుప్తాను నియమించడం హర్ష దగ్గ విషయమని మండల ప్రజల ఆనందాన్ని వ్యక్తం చేశారు అలాగే శిశు మరణాల రేటు కూడా తగ్గే అవకాశం ఉందని తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)పార్టీ అధినేతగా కొనసాగుతుండడం, షర్మిల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా ఆంధ్ర రాష్ట్రంలో కొనసాగుతున్నడంతో వైయస్సార్ అభిమానించే చాలా మంది వీరి మధ్య జరుగుతున్న రాజకీయాలకు లోలోపలే బాధపడుతున్నారు. ప్రస్తుతం ఒకప్పటి రాజశేఖర్ రెడ్డి ని అభిమానించే వాళ్ళు కూడా ఇలా వైయస్సార్ బిడ్డలు రెండుగా విడిపోవడం చూసి ఇప్పటికీ బాధపడుతూనే ఉన్నారు. అలాగే అన్నమయ్య జిల్లాలో మరో కుటుంబం ఆర్ రాజగోపాల్ రెడ్డి కుటుంబం. ఈయన కూడా రాయచోటి లక్కిరెడ్డిపల్లి ప్రాంతాలలో గొప్ప నేతగా మంచి పలుకుబడి ఉన్న నాయకునిగా పేరుందారు. అయితే ప్రస్తుతం ఈయన కుమారులు ఆర్ రమేష్ కుమార్ రెడ్డి వైసీపీ పార్టీలో, ఆర్ శ్రీనివాసులు రెడ్డి తెలుగుదేశం పార్టీలో కీలకంగా వ్యవహరిస్తుండడంతో ఆర్ రాజగోపాల్ రెడ్డి చరిష్మా పై అభిమానంతో వీరి కుటుంబం వెనుక నడుస్తున్న చాలామంది నాయకులు ఇప్పుడు ఎవరి వైపు వెళ్ళాలో అర్థం కాక సందిగ్ధంలో పడ్డారు. ఎవరు పలకరిస్తే వారితో పైపై నవ్వులు నవ్వుతూ లో లోపల అయితే మదన పడుతున్నారు. అలాగే రాయచోటి ప్రాంతంలో బలమైన పట్టున్న సుగవాసి పాలకొండ రాయుడు పేరు అందరికీ సుపరిచితమే. ప్రస్తుతం ఆయన కుమారులు సుగవాసి ప్రసాద్ బాబు తెలుగుదేశం పార్టీలో, సుగువాసి బాలసుబ్రమణ్యం ఇటీవల వైసీపీలో చేరడంతో మరి పాలకొండ రాయుడు నీ అభిమానించేవారు ఇప్పుడు ఎవరు వైపు మొగ్గు చూపుతారని ఆసక్తికరంగా మారింది. అయితే ప్రస్తుతం ఈ ట్రెండు రాజకీయాలలో కొత్తగా వచ్చి ఒక్కో కుటుంబంలో కొందరు అటువైపు, మరికొందరు ఇటువైపు ఉండడంతో మరి ఎటువైపు వెళ్ళాలో తెలియక గతంలో వారి పెద్దలను ఎంతో గౌరవించి వారి వెంట నడిచిన వారు ప్రస్తుతం రోడ్డు మధ్యలో నిలబడిన పరిస్థితి ఏర్పడింది. మరి ఒక నాయకునికి ఉన్న అనుచరులు గాని, అభిమానం కానీ రెండుగా విడిపోతే మరి అది బలమో బలహీనత సదరు నాయకులకే తెలియాలి. అనేక కారణాలతో అన్నదమ్ములు అన్నాచెల్లెళ్లు వేరువేరు పార్టీలో కొనసాగుతున్న మరి వారికి రాజకీయ కారణాలు ఉండొచ్చేమో కానీ వారిని అభిమానించే వారికి మాత్రం నరకంగా కనిపిస్తుంది. మరి చూడాలి భవిష్యత్తు లో ఈ ట్రెండు ఎలాంటి ఫలితాలు ఇస్తాయో,,,

### భవిష్యత్తులో ఆరోపణలు చేయాల్సి వస్తే,,,

అన్నదమ్ములంతా వేర్వేరు పార్టీలో ఉంటూ ఒకానొక సమయంలో ఆరోపణలు చేయాల్సి వస్తే మరి ఎలా ఉంటుందో ఇప్పటికే చాలామందికి అర్థమయ్యే ఉంటుంది. ఎందుకంటే గత ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్ షర్మిల మధ్య జరిగిన మాటల తూటాలు అందరికీ గుర్తుంటాయి. కడప లాంటి నగరాలలో వైసిపి ఓటమికి పరోక్షంగా షర్మిల నిలబెట్టిన అభ్యర్థుల కారణమని వారికి వచ్చిన ఓట్లను చూస్తేనే అర్థమవుతుంది. మరి ఒకే కుటుంబంలో ఎంతో గొప్ప రాజకీయ చరిత్ర కలిగిన నాయకుల కడుపున పుట్టిన కొడుకులు ప్రస్తుతం వేర్వేరు పార్టీలో కొనసాగుతుండడం తో అధిష్టానాలు కూడా వారిపై ఎప్పటికప్పుడు అనుమానం చూపులు చూపించక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. రాజకీయాలలో ఎవరి దారి వారిదే అయినా మరి కుటుంబాలను నమ్ముకుని ఉన్న అభిమానులకు కార్యకర్తలకు ఏం సమాధానం చెప్తారో అర్థం కాని పరిస్థితి ప్రస్తుత రాజకీయాల్లో ఏర్పడింది. మరి చూడాలి వేర్వేరు పార్టీలో కొనసాగుతున్న అనేకమంది వారసులు తండ్రుల చరిష్మాను నిలబెడతారో లేక తగవులు పడి వారి చరిష్మానం తగలెడతారో,,,,

## ఉపాధి హామీలో మేతలు,,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ అనే మంచి పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు పని కల్పిస్తూ వారి భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ఏర్పాటుచేసిన పథకం ప్రస్తుతం మాయగాల్ల చేతుల్లో చిక్కుకొని అభాసు పాలవుతుంది. అది ఎంతలా అంటే కేవలం ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెడితే పని అయితే కల్పిస్తున్నారు కానీ అందులో పనికి వచ్చే వారి కంటే పనికి రాని వారే అధికంగా ఉండడంతో పనికి వచ్చే వారికి వారి కూలి వారి అకౌంట్లో పడుతుంటే పనికిరాని వారి కూలి ఫీల్డ్ అసిస్టెంట్లు ఖాతాలో చేరుతుంది. ముఖ్యంగా అన్నమయ్య జిల్లాలో అనేక మండలాలలో ప్రస్తుతం ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులకు మంచి గిరాకీ ఉంది. ఎందుకంటే గతంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేసిన ప్రతి ఒక్కరి జీవితం ప్రస్తుతం చూస్తే అధికారులు కూడా వారి ముందు దిగదుడుపే. అంటే ఒక పంచాయతీలో వందమంది పనికి వచ్చే వారు ఉంటే కనీసం 50 మంది పనికిరాని వారిని రికార్డుల్లో ఎక్కించి ఆ 50 మంది సొమ్మును సదరు వ్యక్తులు కాజేస్తున్నారు. ఇది ప్రతి నాయకునికి ప్రతి అధికారికి తెలిసిన విషయమే. అందుకే ప్రస్తుతం ఈ ఫీల్డ్ అసిస్టెంట్ పదవికి రాజకీయ నాయకుల సిఫారసులతో పాటు అధికారుల మద్దతు కూడా బాగానే ఉంది. ఎందుకంటే రాజకీయ నాయకు లకు రాజకీయ కార్యక్రమాలకు ఈ ఉపాధి కూలీలు చాలా అవసరపడతారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లకు పెద్దగా పనిచేసే ఏపీవోకి ఎంపీడీవోకి నెలవారి మామూలు అందే పరిస్థితి చాలా మండలాలలో జరుగుతుండడంతో వారు కూడా ఎన్ని తప్పులు చేసినా కిమ్మనకుండా సదరు వ్యక్తులకు బాగానే సహకరిస్తూ రికార్డులను కూడా చూసి చూడనట్లుగా సర్దేస్తున్నారు. మరి ఎంతో ఉన్నతమైన ఆశయంతో నెలకొల్పిన ఉపాధి హామీ మాత్రం కొందరు మాయగాళ్ల దోపిడీకి అడ్డగా మారిపోయింది మాత్రం స్పష్టంగా అర్థం అవుతుంది.

#### సామాజిక తనిఖీ అంతా మాయ,,,

సామాజిక తనిఖీ పేరుతో చేస్తున్న తనిఖీలన్నీ మాయ అని ప్రజలు కోడైకూస్తున్నారు. ఎందుకంటే ఉపాధి హామీలో జరుగుతున్న అవకతవకలను నేరుగా ఫీల్డ్ అసిస్టెంట్లు, అధికారులు ఒప్పుకుంటుంటే ఏమీ జరగనట్లు సామాజిక తనిఖీలు అధికారులు వ్యవహరిస్తూ చిన్న చిన్న జరిమానాలతో సర్దిపుచ్చుతున్నారు అంటే మరి పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే మనసును కాదు కదా గవర్నమెంట్ నుండి వచ్చే సొమ్మును తలా కొంచెం దోచుకు తింటే పోయేదేముంది అనే తీరులో అధికారులు కూడా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో అనేక మండలాలలో కువైట్ లో ఉండేవారు, ఇళ్ల వద్ద పనికిరాని వారు, వివిధ ప్రాంతాలలో ఉద్యోగాలు చేసేవారు, అలాగే రాజకీయ నాయకులు కూడా ఉపాధి హామీ కూలీలుగా వ్యవహరిస్తున్నారంటే పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. కావున ఈ ఉన్నతమైన ఆశయాలతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉపాధి హామీ పథకం రోజురోజుకు భ్రష్టు పట్టిపోతుంటే చోద్యం చూస్తున్న అధికారుల తీరు జరుగుతున్న తంతులను రోజుకో వార్తగా నేటి దినపత్రిక సూర్య జులై 1 నుండి మండలాలు వారిగా జరిగిన అవినీతిని ప్రచురించబోతుంది. ఇందులో మొదటిగా రాయచోటి నియోజకవర్గం లోని రామాపురం మండలం, రైల్వే కోడూరు నియోజకవర్గం లోని పుల్లంపేట మండలంలో జరిగిన అవినీతిని స్పష్టమైన ఆధారాలతో బట్టబయలు చేసి ఈ రెండు మండలాలలో సామాజిక తనిఖీ చేసిన అధికారులకు, మండలాలలో ఉపాధి హామీ నీ పర్యవేక్షిస్తు అక్రమార్కులకు అండగా నిలుస్తున్న ఏపీవోలు ఎంపీడీవోలకు కనువిప్పు కలిగేలా స్పష్టమైన ఆధారాలతో ఉపాధి హామీలో గోల్మాల్ బయటపెడతాం. కావున ఎవరైనా ఉపాధి హామీలో మరింత సమాచారాన్ని అందించేందుకు ముందుకు వస్తే మంచి పథకాన్ని మంచి చేసేందుకు కాపాడుకునేందుకు నేటి దినపత్రిక సూర్య ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది.

# ఆన్లైన్లో తప్పు – ఆఫ్లైన్లో ఒప్పు

(మొదటి పేజీ తరువాయి)కల్పించింది. ఎక్కడి నుంచైనా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటును బడా కబ్జాదారులు దుర్వినియోగం చేస్తూ తమ అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నారు. వారికి "అనుకూలమైన" సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు చేసుకోవడం, సంబంధిత రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రారును "మచ్చిక" చేసుకోవడం ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్లు సాగిస్తున్నారు. పుల్లంపేట మండలం అనంతయ్యగారిపల్లె, రాజంపేట మండలం కూచివారిపల్లె గ్రామాలలో జరిగిన ఇలాంటి కొన్ని రిజిస్ట్రేషన్లు ఇటీవల వెలుగుచూశాయని, వాటిపై అత్యున్నత అధికారులకు ఫిర్యాదులు కూడా వెళ్లాయని సమాచారం.

#### ఆఫ్లైన్లో ఉన్న అక్రమాలకే దిక్కు లేదు

ఆన్లైన్ విధానం రాకముందే తప్పుడు రిజిస్ట్రేషన్లు జరిగాయని అనుమానం ఉన్నవారు వాటి నిజానిజాలు నిగ్గు తేల్చడానికి అవసరమైన రికార్డులను సమాచార హక్కు చట్టం కింద అడిగినప్పటికీ అధికారులు ఇవ్వడం లేదు. మా వద్ద అందుబాటులో లేదని, 20 ఏళ్లకొసారి రికార్డులను కాల్చేస్తామనో, మరో ఆఫీసోళ్లు ఎప్పుడో ఎత్తుకుపోయారనో, కోర్టులో కేసు వేసుకోపో కోర్టుకిస్తామనో చెబుతున్నారు. ఈ మధ్య ఓ సబ్ రిజిస్ట్రార్ అయితే డాక్యుమెంట్ రిజిస్టర్లు పాతవి కాల్చేస్తుంటామని, కీ రిజిస్టర్లు మరో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు పంపించామని, కొన్ని డాక్యుమెంట్లు లేవని విచారణలో చెప్పేశారని, ఇదే స్టేట్మెంట్ రికార్డయితే ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుందని గ్రహించి కుంటిసాకులు చెప్పి తాత్కాలికంగా విచారణ నుంచి జారుకున్నారనే సమాచారం కూడా ఉంది. విచారణ సమయాల్లో మభ్యపెట్టే సమాధానాలు చెబితే చట్టపరమైన శిక్షలు అనుభవించాల్సి వస్తుందని తెలిసి కూడా ఆ ధోరణి విడనాడని అధికారులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ల విషయంలో భాగస్వామ్య తప్పిదాలు చేయడానికి ఏమాత్రం వెనుకాడటం లేదు. రిజిస్ట్రేషన్ వ్యవహారాల్లో అవకతవకలపై "నేటి దినపత్రిక సూర్య" త్వరలో సమగ్ర కథనం అందించే పనిలో ఉంది.



## హజ్ యాత్రను దిగ్విజయంగా పూర్తిచేసుకున్న హాజీలు

**- బెంగళూరులో ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ముస్లిం మైనార్టీలకు ఎంతో పవిత్రమైన హజ్ యాత్రను దిగ్విజయంగా ముగించుకుని హాజీలు తిరిగి మంగళవారం అర్ధరాత్రి బెంగళూరు ఎయిర్ పోర్టు కు చేరు కున్నారు.ఈ సందర్భంగా హాజీలకు మదనపల్లి శాసనసభ్యులు యం.షాజహాన్ బాషా ఘనస్వాగతం పలికి వారికి ప్రత్యేకంగా విందును ఏర్పాటు చేశారు.అల్లా ఆశీస్సులతో హజ్ యాత్ర శుభప్రదంగా ముగిసిందన్నారు.భవిష్యత్తులో హజ్ యాత్రకు మరింత బ్రహ్మాండమైన ఏర్పాటు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాసన్ బాషా,రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్,మెంబర్లు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తికు శుభాకాంక్షలు తెలిపిన కూటమి శ్రేణులు



**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల పీలేరు రైతు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నియమితులై బాధ్యతలు స్వీకరించిన పురం రామ్మూర్తి కు కూటమి శ్రేణులు, అభిమానులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.వారు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధి విషయంలో అంకిత భావంతో పనిచేస్తూ కృషి చేస్తున్నారని అభినందించారు.వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నా మీద నమ్మకంతో తన నియామకానికి సహకరించి అప్పగించిన బాధ్యతలకు సమర్థవంతంగా నిర్వహిస్తానని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగుంట్ల పల్లి రెడ్డి శేఖర,పసల హరిబాబు,రాజన్న, ద్వారకనాథ్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్య సామాగ్రి పంపిణీ



**సంబేపల్లి మేజర్ న్యూస్:** పాలెం గడ్డ పాపన్న గారి పల్లి మోడల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. బుధవారం పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దాత ప్రకాష్ పేద విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రెడ్డప్ప రెడ్డి తో కలిసి అందజేశారు. దాత ప్రకాష్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పేదవారికి తమ సంస్థ తరపున సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటామన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రెడ్డప్పరెడ్డి మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు అందజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. రోటరీ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామాంజులు, నాగిరెడ్డి, అన్నయ్య, శ్రీకాంత్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు మనోజ్ కుమార్,సెక్రెటరీ శశి శేఖర్, సభ్యులు నరసింహా, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ ఈయు రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**- రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్.వి.కుమార్ నియామకం**

**- నాగూర్ వలి ఆధ్వర్యంలో ఘనసన్మానం**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** విజయవాడలో రాష్ట్ర ఎంప్లాయిస్ యూనియన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం ఘనంగా జరిగింది.ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా,మదనపల్లె 2డిపో జేఏ ఎన్.వి.కుమార్ ను ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నుకున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) ఆధ్వర్యంలో మదనపల్లి టు డిపో ఈయు జిల్లా అధ్యక్షులు సి.ఆనంద్ బాబు,వన్ డిపో సెక్రటరీ ఈశ్వరప్ప,కృష్ణమూర్తి,జీకే మూర్తి,సూర్యనారాయణ, సూరిబాబు,శేఖర్,ప్రకాష్ తదితరులు శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎన్.వి.కుమార్ అలుపెరుగని కృషి చేశారని కొనియాడారు.ఆయన సమర్థతను గుర్తించి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించడం శుభపరిణామమన్నారు.భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎన్.వి.కుమార్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.ఈ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని,భవిష్యత్తులో ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.అలాగే తనను సన్మానించిన టిడిపి నాయకులు నాగూర్ వలి,ఈయు నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## మురికి నీటి కాలవను తవ్వారు నిర్మాణం మరిచారు



**పీలేరు మేజర్ న్యూస్:** నియోజకవర్గ కేంద్రమైన ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా జాతీయ రహదారికి అనుకుని ఉన్న మురికినీటి కాలువ నిర్మాణానికి ఆరు నెలలకు మునుపు పంచాయతీ కార్యదర్శి గురు మోహన్ 5 అడుగుల వెడల్పుతో సుమారు 200 అడుగుల పొడవుతో కాలువను త్రవ్వించారు. 15 రోజులు లోపల మురికి కాలువ నిర్మాణం పూర్తి చేస్తానని అప్పటివరకు రోడ్డుపై నుండి మీ దుకాణం వరకు మొల్లింగ్ కర్రలు తాళు సహాయంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు చేసుకోమని షాపు యజమానులకు చెప్పడంతో వ్యాపారస్తులు కార్యదర్శి చెప్పిన విధంగా చేసుకున్నారు. కాలవపై ఉన్న రాతిబండలను జెసిబి సహాయంతో తొలగించారు. కాలవలో పూడిక పనులు చేయించారు అయితే ఆరు నెలలు కావస్తున్న నిర్మాణం జరగకపోవడంతో వ్యాపారస్తులు లబోదిబోమంటున్నారు. ఇదే చోట ఆటో స్టాండ్ కూడా ఉండటంతో వారికి కూడా ఆటలు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కార్యదర్శికి వ్యాపారస్తులు ఆటో యజమానులు పలుమార్లు విన్నవించుకున్న ఈ రోజు రేపు అని కాలయాపనం చేస్తూ వచ్చారు. ఇదే కార్యదర్శి పోలీస్ క్వార్టర్స్ ఎదురుగా ఉన్న బాగా మురికి నీరు పారే కాలువను కొట్టించి కొత్త కాలవను ఏర్పాటు చేశారు. సిఎన్ఆర్ కళాశాల వద్ద మురికి నీటి కాలువ అవసరం లేనప్పటికీ అదే పనిగా మురికి కాలువలను ఏర్పాటు చేశారు. అయితే ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాల రాకపోకలు జన సమూహం ఉన్న వ్యాపార కూడలి అయిన రద్దీగా ఉండే జాతీయ రహదారిపై మురికి నీటి కాలు నిర్మాణం మరిచారు. గురు మోహన్ ను వివరణ కోర టానికి ఆయన ఇటీవల కురబలకోటకు బదిలీ అయ్యారు. ప్రస్తుతంఈ ఓ ఆర్ డి లతీఫ్ ఖాన్ పంచాయతీ ఇంచార్జిగా ఉన్నారు. ఇతన్ని వివరణ కోరగా నేను ఇన్చార్జి కార్యదర్శి మాత్రమేనని లతీఫ్ ఖాన్ తెలిపారు. ఈ కాలువ నిర్మాణంపై జిల్లా ఉన్నత అధికారులు స్పందించి కాల నిర్మాణం పూర్తి చేయాలని వ్యాపారస్తులు ఆటో కార్మికులు కోరుతున్నారు.

## వైయస్ జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన సుబ్రమణ్యం

**కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన వైఎస్ఆర్ సిపి అధినేత వైయస్ జగన్**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, రాజంపేట టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి, జెడ్పీ మాజీ చైర్మన్ సుగవాసి సుబ్రమణ్యం బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సుబ్రమణ్యానికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, హిందూపురం పరిశీల కులు రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి, మాజీ ఉపముఖ్యమంత్రి అం జాద్ బాషా, మేయర్ సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి. సతీష్ రెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, పుంగనూరు నేత శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.. పార్టీ తరపున సుగవాసి సుబ్రమణ్యం కు సముచిత గుర్తింపు, స్థానం లభిస్తుందని నేతలు భరోసా ఇచ్చారు. అనంతరం వైఎస్ఆర్ సిపి సీనియర్ నేతలు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే సామాన్యుని పార్టీ. కుల, మత, ప్రాంత వివక్షలకు అతీతంగా అన్ని వర్గాలను గౌరవించే పార్టీ, ఇందులో సీనియర్ నేతలకు గౌరవం ఉంటుంది, అభివృద్ధికి అవకాశాలు ఉంటాయి అని తెలిపారు. సుబ్రమణ్యం లాంటి నేతల చేరికతో పార్టీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు.సుగవాసి సుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాడుతున్న వైఎస్ జగన్ నేతృత్వంపై నాకు విశ్వాసం ఉంది. ప్రజల కోసం పనిచేసేలా, పార్టీ పటిష్ఠత కోసం కృషి చేస్తాను. నాకు ఇక్కడ గౌరవం, అవకాశాలు ఉంటాయని నమ్మకం ఉంది అని అన్నారు.



# సర్వేపల్లి విద్యామిత్ర కిట్లు పంపిణీ చేసిన యల్లటూరు శ్రీనివాస రాజు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణంలోని మన్నూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో నేడు ప్రధాన ఉపాధ్యాయురాలు పి.పరిమళ మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలోసర్వేపల్లివిద్యామిత్ర కిట్లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిధులుగా రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు పాల్గొని విద్యార్థుల కు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఫలితాలు సాధిస్తున్నాయని ఈ మధ్య ఇదే పాఠశాలలో పదవతరగతి ఫలితాలే ఇందుకు నిదర్శనమని ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులకు నాఅభినందనలు తెలుపుతు న్నానని , ఇప్పుడు వున్న మన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాఠశాలలకుకావలసినఅన్నివసతులను సమకూరుస్తుం దని,సర్వేపల్లివిద్యామిత్రకార్యక్రమానికి సర్వేపల్లి రాధాకృష్ణ పేరును పెట్టడం తద్వారా రాజకీయాలకు అతీతంగా దేశనాయకులను గౌరవించు కోవడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు విద్యాశాఖా మంత్రి లోకేష్ చూపిస్తున్న చొరవతో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధించడం ద్వారా పిల్లల్లో మెరుగైన ఆలోచనలు కలుగజేసే విధంగా ఈ కార్యక్రమం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ అనుమలగుండం నాగరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, పట్టణ నాయ కులు






మావిళ్ళ రవి , మండల నాయకులు కోలాటం హరికృష్ణ ,మన్నూరునీటి సంఘం అధ్యక్షులునారదాసు రామచంద్ర, ఊటుకూరు పంచాయతీ నాయకులు పడకాల సుధాకర్ రాయల్ ,మామిళ్ల మల్లి , నారామణి , తోట బుజ్జి , వజ్రా నరసింహులు,నారదాసుమధు , పలుకూరి శంకర్, పూల మురళి,నార బోయిన ప్రసాద్ , లక్ష్మీపతి రాజు, గూడూరు శ్రీనివాసులు, శివశంకర్ రాజు, గాజుల కులాయప్ప , తిప్పాయపల్లె ప్రశాంత్, మౌల తదితరులు పాల్గొన్నారు.

# చీకటి అధ్యాయానికి 50 సంవత్సరాలు

పోతు గుంట రమేష్ నాయుడు



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సందర్భంగా నేడు కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ పురుషోత్తమ అధ్యక్షతన సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ 1975 జూన్ 25న భారతదేశంలో అత్యవసర పరిస్థితి విధించబడింది. ఇది ప్రజాస్వామ్యంపై అతి పెద్ద దాడి,అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అన్ని ప్రాథమిక హక్కులు నిలిపివేయడం ప్రెస్ పై సెన్సార్ విధించడం, ప్రతిపక్ష నాయకులను జైల్లో బంధించడం మరియు దేశంలో అన్ని ప్రజాస్వామ్య స్వరాలను అణిచివేసే ప్రయత్నాల ద్వారా ప్రజాస్వామ్యాన్ని నియంతృత్వంగా మార్చడానికి ఎత్తించి నేటికి 50 సంవత్సరాలు పూర్తయినాయి. భావితరాలందరికి కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందిస్తే అటువంటి గొప్ప రాజ్యాంగాన్ని కూడా తూట్లు పొడుస్తూ దేశంలో అత్యవసర పరిస్థితి విధించి 21 నెలలు




దేశంలో అత్యవసర పరిస్థితి విధించడం జరిగింది. ఇది కేవలం ఇందిరా గాంధీని అలహాబాద్ హైకోర్టు ఎంపీగా మీరు అనర్హులుగా గుర్తించడం వలన తన పదవి పోతుందని పదవీకాంక్షతో ఎమర్జెన్సీ ప్రకటించి దేశాన్ని 21 నెలలు చీకటిలో పాలన సాగించడం జరిగింది. ఒక అంచనా ప్రకారం దేశవ్యాప్తంగా మూడు లక్షల మంది పైగా జైలు పాలయ్యారు . ఆర్ఎస్ఎస్ పైన నిషేధం విధించారు. అన్ని పత్రిక సంపాదకులు తమ ఆధీనంలోకి తీసుకొని వారు చెప్పిందే శాసనంగా నడుచుకున్నారు. 30 వేల మంది పైగా కఠినమైన మీసా కింద జైలు పాలయ్యారు. దేశంలో పౌరుల యొక్క హక్కులను పూర్తిగా కాల రాశారు అటువంటి చీకటి రోజులు మళ్లీ రాకూడదని, భావితరా లకు ఆనాడు జరిగిన సంఘటనని వివరించడానికి ఈ సెమినార్ అని వారన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ నర్సయ్య బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగల ఆదినారాయణ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కోట్టమడ్డి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేందుకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి తక్షణ చర్య


పాఠశాల విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించిన మంత్రి మండిపల్లి



**సిద్ధవటం,మేజర్‌న్యూస్ :** కోట్టమడ్డి గ్రామానికి బస్సు సౌకర్యం కోసం స్థానిక టీడీపీ నాయకుడు సేనివారపు మోహనరెడ్డి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి వారికార్యాలయంలోవినతిపత్రం అంద జేశారు. అర్జీ అందగానే మంత్రి వెంటనే స్పందించి కడప డిపో మేనేజర్‌ను ఫోన్ ద్వారా ఆదేశించి,11బెటాలియన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ప్రజల సౌకర్యార్థం తక్షణమే బస్సు సర్వీసులు ప్రారంభించేం దుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించిన మంత్రి కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈ-కామర్స్,బ్యాంకింగ్ వ్యూహాలపై సమగ్ర గ్రంథం విడుదల






**రాజంపేట,మేజర్‌న్యూస్ :** డిజిటల్ యుగంలోని ఈ-కామర్స్ మరియు బ్యాంకింగ్ రంగాల మిళితాన్ని సమగ్రంగా విశ్లేషించే గ్రంథంగా నిలిచే "ప్రిన్సిపల్స్ ఆఫ్ ఈ కామర్స్ అండ్ బ్యాంకింగ్ స్ట్రాటజీస్ ఫర్ డిజిటల్ ఏజ్" అనే పుస్తకాన్ని అన్నమాచార్య విశ్వ విద్యాలయం పరిధిలోని అన్నమాచార్య పీజీ కాలేజ్ ఆఫ్ కంప్యూటర్ స్టడీస్ ప్రిన్సిపాల్ డా. డి. జె. సమతా నాయుడు మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ మిస్టర్ ఎ. ఉమా మహేశ్వర్ రెడ్డి సంయుక్తంగా రచించారు.ఈ గ్రంథంలో వేగంగా మారుతున్న డిజిటల్ ప్రపంచంలో బ్యాంకులు ఎలా అనుకూలించాలో, ఈ-కామర్స్ రంగంతో కలిసి ఎలా విజయవంతంగా ముందుకు సాగాలో వివిధ వ్యూహాలతో వివరించబడింది. డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ భద్రత, వినియోగదారుల అనుభవం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలను ఇది విపులంగా కవర్ చేస్తుంది. బ్యాంకింగ్ నిపుణులు, ఈ-కామర్స్ రంగంలో అభిరుచి కలిగినవారు మరియు డిజిటల్ ఫైనాన్స్‌ను అర్థం చేసుకోవాలనుకునే ప్రతి ఒక్కరికీ ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.ఈ పుస్తకాన్ని ఇండియా మరియు ఆస్ట్రేలియాదేశాల్లోఉన్నఆసన్ ఇంటర్నేషనల్ పబ్లికేషన్ ప్రచురించింది. అన్నమాచార్య విశ్వవిద్యాలయ ఛాన్సలర్ డా.సి. గంగి రెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించి, వైస్ ఛాన్సలర్ డా. ఈ. సాయి బాబా రెడ్డి కి తొలి ప్రతిని అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డా. బి. జయరాం రెడ్డి, యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ సంచాలకుడు మిస్టర్ నాగేశ్వర రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

# బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించండి

- విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా బుధవారం బీసీ కాలనీనందు ఇంటింటికి తిరిగి 1వ తరగతిలో విద్యార్థులను పాఠశాలలో ప్రవేశాలు కల్పించడం జరుగుతోంద న్నారు. అదే విధంగా ఓ.ఎస్.సీ గాయత్రి,గంగోత్రి అనే బడి బయట పిల్లలను గుర్తించి బీసీ కాలనీలోని ఎంపీపీఎస్ ప్రవేశాలు కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవన్నీ వసతులు కల్పిస్తోంద న్నారు. ముఖ్యంగా పుస్తకాలు,బ్యాగులు ఉచితంగా అందజేసి మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేస్తుందన్నారు.ఇప్పటికే తల్లికి వందనం పథకం నిధులు ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విద్యార్థిని విద్యార్థుల అభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర



**రాజంపేట, మేజర్‌న్యూస్:** విద్యార్థిని విద్యార్థుల అభివృద్ధి లో ఉపాధ్యా యులదే కీలక పాత్ర అని ప్రధానోపాధ్యాయు రాలు భారతి అన్నారు.అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం బోయినపల్లి ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం ఉపాధ్యా యిని ఉపాధ్యాయుల బదిలీ, పదవీ విరమణ కార్యక్రమ సభ నిర్వహిం చినారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన షఫీ,రెడ్డిబాబు, ప్రసాద్, సుబ్బారెడ్డి, ఈశ్వర్ నాయక్,శారద,శ్రీలత తో పాటూ పదవీ విరమణ గావించినరమణ నాయుడు లకు శాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు. పదవ తరగతి పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థులు గార్లపాటి ఫినిహాస్,ఎస్.అమీన్‌బాషాలుఅత్యుత్తమ స్థాయి లో మార్కులు సాధించి ఆర్.కె.వ్యాలీట్రిబుల్ఐటీకిఎంపికకావడం లో కీలక పాత్ర పోషించారని అభినందించారు.ఈసందర్భంగాబదిలీపై వెళ్లిన వారికి,పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమంలోగ్రామసర్పంచితోపాటుఉపాధ్యాయులుఓబులేసు, పి.జనార్ధన్, బి.శేషగిరి, ఎస్.వి.రామరాజు, ఏ.శివ ప్రసాద్ గౌడ్, యస్.ప్రభాకర్ రావు, యం.చెన్న కేశవులు, పి.విజయ బాస్కర్, శ్రీరాములు, అనిల్ కుమార్,రాజయ్య, అమరావతి, ప్రణవి,సువర్ణ సుందరి,మధుర వాణి,దార్లశ్రీనివాసులుఆచారి,రాధా కృష్ణ,ప్రణీత్ లు అభినందించారు.

# విజయవాడలో వైఎస్సార్సిపి విస్తృతస్థాయి సమావేశం

హాజరైన మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** విజయవాడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పార్టీ ఇన్‌ఛార్జిలకు దిశానిర్దేశం చేశారు.రాబోయే రోజుల్లో పార్టీ నిర్వ హించే కార్యక్రమాలు,పార్టీ బలోపేతం చేయడానికి తీసుకోవాలసిన చర్యలు,కూటమి ప్రభుత్వ వైఫల్యాపైన చర్చించారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మదనపల్లె నియోజకవర్గం వైకాపా పార్టీ ఇంచార్జ్ నిస్సార్ అహ మ్మద్,పీలేరునియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి, అన్నమయ్య జిల్లా వైకాపా అధ్యక్షులు అకేపాటి అమరనాథ్ రెడ్డిలు పాల్గొన్నారు.జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన రాజంపేట టీడీపీ ఇన్‌చార్జ్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యంను మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ అభినందిం చారు.ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి వైసిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానం పలికారు.జగన్మోహన్ రెడ్డికి పూలబొకెని సుగవాసి బాలసుబ్రహ్మణ్యం అందజేశారు.రాజంపేట పార్లమెంటు పరిధిలో వైఎస్సార్సీపీని దృఢంగా తయారు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె సమన్వయకర్త నిస్సార్అహమ్మద్,అన్నమయ్యజిల్లాపార్టీశ్రేణులుసుగవాసి బాలసుబ్ర హ్మణ్యంను అభినందించారు.ఈ సందర్భంగా నిస్సార్ హమద్ విస్తృత స్థాయి సమావేశానికి రాష్ట్రంలోని అన్ని నియోజ కవర్గాల ఇన్ఛార్జులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారని,అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచనలుమేరకునూతనఉత్సాహంతోపనిచేసి వైసిపిని మళ్లీ అధికారం లోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు

# బంగారు పతకంతో తిరిగి రావాలి : ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కడపజిల్లా రైల్వేకోడూరు జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అధ్యక్షతన.. రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పర్యవేక్షణలో అంతర్జాతీయ పోటీలకు ఎన్నికైన యువ బాక్సర్ మన్నూరు వంశీకృష్ణకు 50.000 రూపాయలను అరవశ్రీధర్ గారు అందించి తన ధాత్రుత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్ మాట్లాడుతూ అధ్యక్షుడి ఆశయానికి అండగా ఈ డబ్బులు ఇవ్వడం జరిగింది... గతంలో అన్నమయ్య వరదల సమయంలో రాష్ట్ర స్థాయి పోటీలకు పవన్ కళ్యాణ్ వంశీకృష్ణ కు 50,000 అందించి ప్రోత్సాహించారు అదేబాటలో నేనుకూడా అంతర్జాతీయ పోటీలకు సహాయం అందించానని చెబుతూ ఘనంగా సన్మానం జరిపి నువ్వు తప్పకుండా బంగారుపథకం తో తిరిగిరావాలని ఆశీర్వదించారు.రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ అధ్యక్షుడి ఆశయానికి అండగా నిలబడ్డ ఎమ్మెల్యే గారిని అభినందిస్తూ..వంశీకృష్ణ లాంటి మట్టిలో మాణిక్యాలకు జనసేన పార్టీ అండగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ముక్క వరలక్ష్మిగారు, ముక్క సాయివికాస్‌రెడ్డిపాల్గొనివంశీకృష్ణను,వారి తల్లిగారిని అభినందిం చారు.ఈకార్యక్రమములోసర్పంచ్ సంయుక్త, కట్ట ఉమాదేవి సీనియర్ జనసేన నాయకులు జోగినేని మణి, పగడాల చందశేఖర్, వేంకటేష్, ముత్యాల కిషోర్, కటికం నాగేంద్ర,మాదాసు నరసింహా, సుధీర్ రెడ్డి,సూర్యాల ధర్మయ్య, నరసింహప్రసాద్, వర్ధన్నగారి ప్రసాద్,గుగ్గిళ్ల సుబ్బారాయుడు,యర్రజొన్నుగారిచలపతి,రాజనాలచంద్ర, గొబ్బురు హరి,కేతా నరసింహా, బెస్తపల్లి మోహన్, రాజేష్, నాగోలు అమర్, కొండేటి వెంకట రమణ,రాగిపాటి విజయ్,తదితరులు పాల్గొన్నారు.



# ట్రిబుల్ ఐటీకి ఏడుగురు విద్యార్థులు ఎంపిక



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలం నుండి ట్రిపుల్ ఐటి కి ఏడు మంది ఆణిముత్యాలు ఎంపికైనట్లు ఎం ఈఓలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హేమంత్ కుమార్ లు విలేకరులకు తెలిపారు. తంబళ్లపల్లె మోడల్ స్కూల్‌నుండి ఎస్. వాహీద్ (ఇడు పులపాయ)జి.నవీన్ కుమార్ రెడ్డి(నూజి వీడు), ఎస్ పల్లవి(ఒంగోలు ), తమ్ముళ్ల పల్లె జడ్పీ హైస్కూల్ నుండి బి లావణ్య(ఒంగోలు ) పి హిమబిందు(ఇడుపులపాయ), గోపి దిన్నె హై స్కూల్ నుండి జోష్ణవి (ఇడుపుల పాయ )బిసి గురుకులం నుండి యశ్వంత్ (ఒంగోలు) ట్రిబుల్ ఐటీకి ఎంపిక కావడం పై మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ జయప్రద, తంబళ్లపల్లె హై స్కూల్ చైర్మన్ శివకుమార్, గోపి దిన్నె హై స్కూల్ కమిటీ చైర్మన్ వీరాం జనేయులు హర్షం వ్యక్తం చేసి ఇందుకు సహకరించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, తంబళ్లపల్లె, గోపి దిన్ని హై స్కూల్స్ ప్రధానో పాధ్యాయులు, అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.




# వయో వృద్ధులకు ఇంటి వద్దకే సరుకులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం వయోవృద్ధులకు రేషన్ షాప్ ల నుండి నిత్యావసర సరుకులను రేషన్ డీలర్లుకు డోర్ డెలివరీ చేయాలని రైల్వే కోడూరుతహశీల్దార్ కే అమర్నాథ్ తెలిపారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటి వద్దకే డోర్ డెలివరీ చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించుకుంటే డీలర్లపై చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. అదేవిధంగా రేషన్ డీలర్లు, విఆర్ఓ ల సమన్వయముతో చౌక దుకాణం ద్వారా వచ్చే సరుకులను విధిగా సంబంధిత వయోవృద్ధులకు వికలాంగులకు తప్పక పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు దర్బార్ భాష, రాముడు అరవ వెంకటయ్య ఈశ్వరయ్య రఘుపతి సృజిని తదితరులు యజమానులు రాజమాణిక్యం ప్రకాష్ రావు, మందల కొండయ్య బచ్చు కుమార్, కలపాటి శ్రీధర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా జిల్లా అధ్యక్షుడు ఆకేపాటిని కలిసిన వి.ఎస్.రెడ్డి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వైఎస్సార్సీపీ రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి వి.యస్.రెడ్డి అన్నమయ్య జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డిని రాజంపేటలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ముందుగా ఎమ్మెల్యే ఆకేపాటికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బుధవారం వి.ఎస్.రెడ్డి మాట్లా డుతూ మేధావుల ఫోరంకు చెందిన మండల కమిటీల ఏర్పాటు గురించి చర్చించడం జరిగిందన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని,ఇందుకు అన్ని స్థాయిలలో అన్నివర్గాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని,నియోజకవర్గం ఇంచార్జిలను సంప్రదించి కమిటీలు వేయాలని ఆయన సూచించినట్లు తెలిపారు.జిల్లా అధ్యక్షుడి సూచనలు,సలహాలు తనకు ఎంతో ఉపయో గపడతాయన్నారు.వైకాపా అధ్యక్షుడు,మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు క్షేత్రస్థాయి నుండి వైఎస్ఆర్సిపిని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# వీఆర్ఏ సమస్యలు పరిష్కరించాలని రాజంపేట సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఎనిమిది మండలాలు నుంచి గ్రామ సేవకులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొనీ సిఐటియుజిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన వీఆర్ఏల సమస్య ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదన్నారు. ఎన్నికల ముందర, సమస్యలు పరిష్కరిస్తామని, చెప్పి ఏడాదైనా, గుర్తు కు రాలేదా అన్న ప్రశ్నించారు. గ్రామ రెవెన్యూ సహాయలకు 8 సంవత్సరాలుగా జీతాలు పెరగలేదు అన్నారు. గత ప్రభుత్వంలో, జగన్మోహన్ రెడ్డి, 18000 పెంచుతానని ఒక్క రూపాయి పెంచలేదన్నారు ప్రక్కన,ఉన్నతెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలకుపేస్కేలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.ఇక్కడ మన రాష్ట్రంలో కూడా వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని మంత్రులు అధికారులు చుట్టూ ప్రదక్షణాలు చేస్తున్న కనికరించడం లేదన్నారు. చదువుకున్న వీఆర్ఏలు ఎప్పటికైనా వీఆర్వో ప్రమోషన్ వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం మాత్రం ప్రమోషన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నామినీలుగా పని చేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించాలన్నారు.ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వీఆర్ఏలకు వయోభారం పెరుగుతుంది. దళిత ,గిరిజన మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు వీఆర్ఏల కుటుంబాలను ఆకలి బాధల నుండి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెరిగిన ధరలకు అనుకూలంగా వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలని, కనీస వేతనం 26,000, ఇవ్వాలని డిమాండ్ చేశారు. అటెండర్ ,నైట్ వాచ్మెన్, డ్రైవర్లు, ప్రమోషన్ల శాతాన్ని 20 నుండి 70 శాతం కు పెంచాలని, అక్రమ డ్యూటీలను రద్దుచేసి, అర్హులైన వీఆర్ఏలకు అటెండర్ నైట్ వాచ్మెన్ గా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేల్ రవికుమార్ మాట్లాడుతూ, కనీస వేతనం, అమలు చేయకుండా, గౌరవ వేతనం పేరుతో 10,500తో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని, విమర్శించారు, తల్లికి వందనం, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు.నామినేళ్లను,రెగ్యులర్‌గా గుర్తించాలన్నారు. ఇంటి స్థలము, భూములు, ఇవ్వాలని, జీవో ఉన్న, అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, పోరాడి సాధించుకున్న 8 గంటల పనిని, 10 గంటలకు, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, 12 గంటలకు, పెంచడం, కార్మిక వ్యతిరేకం అన్నారు. దీనికి నిరసనగా, జూలై 9న, సార్వత్రికసమ్మెచేయాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, జిల్లా కార్యదర్శి పందికాళ్ళ మణి, పాల్గొని, న్యాయమైన సమస్యల కోసం, సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు, తెలిపారు. వీఆర్ఏ, రాజంపేట డివిజన్, అధ్యక్షులు, మధు, ప్రధాన కార్యదర్శి, కొరముట్ల సుధాకర్, పాల్గొని ప్రసంగించారు. డివిజన్ ఏవో సూపర్డెంట్, శ్రీధర్,కి సమస్యలతో కూడిన, వినతి పత్రం ఇవ్వడం జరిగినది. రైల్వే కోడూర్ కార్యదర్శి కలిశెట్టి.లక్ష్మీకర్, కుమార్, బత్తిన.సుబ్రమణ్యం, బి.నాగరాజు,ఈ.బలరాం, ఓబుల వారిపల్లి, మండల కార్యదర్శి, మోడీప్రసాద్,రాంప్రసాద్,సుబ్రహ్మణ్యం, లావణ్య, పుల్లంపేట, వెంకటసుబ్బయ్య, శివయ్య, హరి, శ్రీను, వెంకటయ్య,చిట్వేలు,సుబ్బరాయుడు,చక్రపాణి,వెంకట రమణ, శివయ్య,పెనగలూరు,మల్లీ, కరిముల్లా, సుమలత, రాజంపేట, నరసింహులు, రమణయ్య, నందలూరు, రత్న, నరసింహులు,హరీష్,శ్రీను, పెంచల ప్రసాద్, సుండుపల్లి, నాగరాజు, అల్లా బకాస్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## సమయానికి రేషన్ నిత్యావసర పంపిణీ చేయాలి

తహసిల్దార్ అమరేశ్వరి



**నందలూరు మేజర్‌న్యూస్:** రేషన్ షాప్ డీలర్ లు ప్రతి నెల 1 వ తేదీ నుండి 15 వ తేది వరకు రేషన్ సరుకులు పంపిణీ చేయాలిఅని మండల తహసిల్దార్ అమరేశ్వరి సూచించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అమరేశ్వరి మండలం లోని రేషన్ షాపు డీలర్‌తో బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ప్రతి షాప్ సమయపాలన పాటించడం ముఖ్యమని అన్నారు. అలాగే 26-6-2025 తేదీ నుండి 65 సంవత్సరాల ఉన్నా రేషన్ కార్డు కలిగిన వారికి రేషన్ నిత్యావసర సరుకులు వారి ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుశీల్ కుమార్, సిబ్బంది, రేషన్ షాప్ డీలర్ లు పాల్గొన్నారు.

# రెండు లారీలు ఢీ

ఒక డ్రైవర్ మృతి మరో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

**రామాపురం మేజర్‌న్యూస్:** కర్నూలు చిత్తూరు 40వ జాతీయ రహదారి రామాపురం మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్ సమీపంలో బుధవారం రెండు లారీలు ఢీకొని రోడ్డు ప్రక్క గుంతలో పడిపోవడంతో ఒక లారీ డ్రైవర్ ఆబు బకర్ (40) మృతి మరో లారీ డ్రైవర్ ఆజర్ ఖాన్ కు తీవ్ర గాయాల పాలైనట్లు పోలీసులు తెలిపారు రాయచోటి వైపు నుండి ఎరువు లోడ్ తో కడప వెళుతున్న లారీ ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని రోడ్డు ప్రక్కగుంతలో పడిన సంఘటనలో రెండు లారీల డ్రైవర్లకు త్రీవ గాయలయ్యాయి ఇద్దరిని రాయచోటి ఆసుపత్రికి తరలించగా రాయచోటి నుండి ఎరువు లోడుతో వెళుతున్న లారీ డ్రైవర్ఆబుబకర్ చికిత్స పొందుతూ మృతి చెందాడు మరో లారీడైవర్ ఆజర్ ఖాన్ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నట్టు పోలీసులు చెప్పారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు




# ఈ నెల 29న మదనపల్లెలో బిసిల ఆత్మీయ సమావేశం

– జయప్రదం చేయాలని బిసిహెచ్ పిఎస్ అధ్యక్షులు బోడెం రాజశేఖర్ పిలుపు




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఈ నెల 29న మార్కెట్ యార్డ్ మహాత్మాజ్యోతి రావు పూలే విగ్రహం నుండి శ్రీకృష్ణ కల్యాణ మండపం వరకు పాదయాత్ర చేపట్టినట్లు బిసి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బోడెం రాజశేఖర్ ప్రకటించారు.బుధవారం స్థానిక ది మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక శ్రీకృష్ణ కల్యాణ మండపం నందు బిసిల ఆత్మీయ సమావేశం జరుగు తుందన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్.డి.ఏ కూటమి గెలుపుకు బిసి హక్కుల పోరాట సమితి మద్దతునిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన వాగ్దానాలు ఎంతమేర అమల్లోకి వచ్చాయి,ఇంకనూ అమలు చేయాల్సిన హామీలు, బీసీలు సాధించుకోవాల్సిన డిమాండ్లు తదితర అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.కావున ఈ ముఖ్య సమావేశానికి మదనపల్లి మరియు అన్న మయ్య జిల్లా నలువైపుల నుండి బిసిలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.అదేవిధంగా భవిష్యత్తు కార్యాచరణపైన సమీక్ష జరుగుతుందని కావున ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు. బీసీ హక్కుల పోరాట సమితి ఆవిర్భవించి 17 సంవత్సరాలవుతున్న ఇప్పటి వరకు తనతో కలసి ప్రయాణం చేస్తున్న కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.బీసీ హక్కుల పోరాట సమితి బీసీల భవిష్యత్తుకే పరిమితం కాకుండా ప్రజ లందరికీ ఉప యోగపడే కార్యక్రమాలను చేపట్టేవిధంగా ముందడుగు వేయనున్నా మని స్పష్టం చేశారు.మదనపల్లిలో ఇటీవలి కాలంలో ప్రైవేట్ ఆసుపత్రిలో రోగులు నుంచి వైద్యం కోసం పెద్దఎత్తున డబ్బులు వసూలు చేస్తున్న విషయం తద దృష్టికి వచ్చిందని,అలాగే జిల్లా ప్రభుత్వ బోధనా ఆసుపత్రిలో పేదలకు వైద్యం అందడం లేదని ఈ విషయంపై క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలను ప్రజలు ముందు ఉంచుతామని ప్రకటిం చారు. ప్రభుత్వ వైద్య సేవలపై ఎమ్మెల్యే స్పందించి పేదలకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా ప్రజా సంక్షేమాన్ని అర్హులైన వారికి అందించకుండా దొడ్డిదారిలో అమలు చేసే పనులకు స్వస్తి పలకలన్నారు.ఈ కార్యక్రమంలో బిసిహెచ్ పిఎస్ నాయకులు సి.రామలింగయ్య,చిన్న రెడ్డప్ప,కరమత్ బాషా,మల్లేపల్లె సుబ్రహ్మణ్యం, సి.రామాంజనేయులు,రామకృష్ణ,ఆర్.అమరనాథ్,సుబ్బరాజు ,నాగేంద్ర, ప్రసాద్,రాజా, నారాయణస్వామి,ఆర్.సహదేవలు పాల్గొన్నారు.

# ప్రజలు సమస్యల పై నిత్యం పోరాటం చేస్తాం

బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్



**నందలూరు మేజర్ న్యూస్:** ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ 11సంవత్సరాల పాలన పూర్తి కావస్తున్న శుభసందర్భంగా నందలూరు మండలం పాటూరు పంచాయితీలో అసెంబ్లీ కో కన్వీనరు డా. అరిగె రాంప్రసాద్ ఆధ్వర్యంలో మండల బీజేపీ కార్యవర్గం " వికసిత భారతానికి 11 సంవత్సరాలు " గ్రామస్తులతో సమావేశం నిర్వహించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షులు సాయి లోకేష్ గారు హాజరయ్యారు.పదకొండేళ్ళు గా మోదీ పాలనలో ఒక సంకల్పంతో దేశం ప్రపంచంలో ముందుకెళుతోంది, ఇటీవల పహల్గమ్ లో జరిగిన ఉన్మాదుల దాడికి కూడా పాకిస్తాన్ దేశ నడిబొడ్డున సమాధానం ఇవ్వడం జరిగింది. పార్టీలు ఏవైనా, కులం ఏదైనా, మతం ఏదైనా సరే మీ పల్లెల్లో, ప్రాంతాల్లో ఉన్న సమస్యలను స్థానిక బీజేపీ నాయకులూ, కార్యకర్తల ద్వారా నా దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి తీర్చే ప్రయత్నం చేస్తాను అని సాయి లోకేష్ హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షుడు షబ్బీర్ , అసెంబ్లీ కన్వీనర్ రామ్ జగదీష్ స్వామి, జిల్లా కార్యదర్శి కృష్ణ యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సునీతా నారాయణవర్మ, విఠల్ స్వామి, జయకుమార్ రెడ్డి, మురళి, మహేష్, అశోక్, భానుశంకర్ రాజు, మండెం నాగేంద్ర, హర్ష, వర్మ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం స్థానికులకు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో ధ్యానంపై అవగాహన





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినులకు టీనేజీలో ఎదురైయ్యే అనేక ఇబ్బందులు, ఎమోషన్లను కంట్రోల్ చేసుకొవడానికి శ్వాసపైన ధ్యాస అనే అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణమూర్తి అధ్యక్ష తనఆర్ట్‌అఫ్‌లివింగ్ హ్యాపీనెస్ కార్యక్రమం జరిగింది. ఇందులో సీనియర్ ఆర్ట్ అఫ్ లివింగ్ శిక్షకులు దండు దుర్గ,దండు శ్రీనివాస రాజు,గురుమూర్తి, శివ శంకర్ రెడ్డిలు పాల్గొని విద్యార్థులకు శ్వాస తోనే జీవితం శ్వాస లోనే ఆనందం శ్వాస ద్వారా ఆరోగ్యం,సుదర్శన క్రియ ద్వారా ఆనందం,ఆరోగ్యం,ఆదర్శ జీవితమనే విష యాలపై అవగాహన కల్పించారు.రవిశంకర్ ప్రపంచ ఆధ్యాత్మిక గురువు రూపొందించిన శ్వాస క్రియ "సుదర్శన క్రియ " ద్వారా లభించే ఆనందం నిర్వీచారం, ప్రశాంతత, వికసిత జీవనం లభిస్తుందని, శ్వాసప్రక్రియ లోని రహస్యం సాధాన ద్వారా తెస్తుందని తెలిపారు.వయసు,కుల,లింగ,తెగ, మత, ప్రాంతబేధాలు లేకుండ సాధన ద్వారా సామాజిక సమరశ్యాన్ని సాధించారు.ఒత్తిడి నుంచి జయంచడం,ఆత్రుత చింతల నుంచి విముక్తి, అవగాహన,శారీరకబలం,శక్తిపెరుగు తాయని వివరించారు.అందరు ఆర్ట్ ఈఫ్ లివింగులోచేరాలనికోరారు.కార్యక్రమం లో అధ్యాపకులుసిబ్బంది,విద్యార్థినులు పాల్గొన్నారు.

## భూమిలేని కౌలు రైతులకు కార్డులు జారీ

– డివిజన్ పరిధిలో 95 శాతం విత్తనపు కాయలు పంపిణి పూర్తి

– మదనపల్లె వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కె.శివ శంకర్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సెంటు భూమి కూడ లేని కౌలు రైతులకు ప్రభుత్వం కార్డులు ఇవ్వడం జరుగుతుందని మదనపల్లి డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాల కులు కె. శివ శంకర్ తెలిపారు. బుధవారం ఆయన తరణం పత్రిక ప్రతినిధి తో మాట్లాడుతూ ఈ కౌలు రైతు కార్డు లు పొందడానికి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు మాత్రమే అర్హత ఉందన్నారు.కౌలు రైతు కార్డు పొందిన వారికి అన్నదాత సుఖీభవ పథకం అందుతుందని వివరించారు.అయితే ఇందుకు భూమి యజమాని కౌలుకు భూమి ఇచ్చినట్లు ధృవీకరించి ఆమోదం తెలపాలని సూచించారు. భూ యాజమాని హక్కులకు ఎలాంటి భంగం కలగ కుండా భూ యజమానికి కూడా క్రాప్ లోన్ తీసుకో వడానికి వేరొక సర్వే నెంబర్ తో అవకాశం ఉంటుందని సూచించారు. కౌలు రైతు గుర్తింపు కార్డు కేవలం 11 నెలల కాలానికి మాత్రమే ఇది పరిమితం అవుతుందని, తిరిగి అదే భూమిని సాగు చేస్తూ ఉంటే ఆ భూ యజమాని అనుమతితో రెన్యువల్ చేసు కోవడం లేదా కొత్త కార్డు తీసుకోవాల్సి ఉం టుందని స్పష్టం చేశారు.అదేవిధంగా మదన పల్లి వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలో గల మదనపల్లి, నిమ్మనపల్లి, రామసముద్రం, తంబళ్లపల్లి, మొలకల చెరువు, కురబలకోట, పిటిఎం,బీ.కొత్తకోట మండలాలలో 95 శాతం వేరుశనగ విత్తనపు కాయలు పంపిణీ కార్యక్రమం పూర్తి కావడం జరిగిందని స్పష్టం చేశారు.జూలై 17 వరకు కూడా వేరుశన విత్తనాలు వేసుకోవటానికి అనువైన సమయ మేనని సూచించారు.

## అర్ధరాత్రి సమయంలో త్రాగునీటి సరఫరా చేస్తున్న వాటర్ మ్యాన్లు

**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు పట్టణ పంచాయతీ వారు వేల పాల లేకుండా అర్ధరాత్రి సమయాల్లో త్రాగునీటి సరఫరా చేస్తున్నారు. వారి ఇష్టానుసారం సరఫరా చేస్తుండడంతో వినియోగదారులు విసిగిపో తున్నారు. ఈ పంచాయతీ పరిధిలో తగినన్ని బోర్లు ఓవర్ ట్యాంకులు ఉన్నాయి. మానవాళి కి నీరే ఆధారం 10 సంవత్సరాలకు మునుపు అప్పుడి శాసనసభ్యుడిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీలేరు సమీపంలో కొత్తపల్లి చెరువు కింద ఫిల్టర్ ట్యాంకులు నిర్మించారు. చెరువును ఊట చెరువుగా చేశారు. మండలంలోని బాలం వారి పల్లి వద్ద ఉన్న గార్గేయ నది నుండి పైప్ లైన్ ద్వారా నీటిని సరఫరా చేయించారు.పీలేరులోనిపింఛానదిప్రాంతంలోఆరుబోర్లు వేయించారు. వారపు సంతలో, కట్టుకాలువ వీధిలో , తాసిల్దార్ కార్యాలయంలో, ఓవర్ ట్యాంకులను నిర్మించారు. దీనికి తోడు ఎంపీ మిథున్ రెడ్డి 15 ప్రాంతాలలో ఆర్వో వాటర్ ప్లాంట్లను కూడా నిర్మించారు. అయితే సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా జెండా మాను వీధిలో త్రాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతున్నది. పది రోజులకు ఒకసారి మాత్రమే త్రాగునీరు సరఫరా చేస్తున్నారు. విద్యుత్ కోత లేదు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతున్నది. గతంలో పంచాయతీ వారు వీధి కుళాయిలను ఏర్పాటు చేశారు నిర్ణీత సమయాలలో నీటిని వదలడంతోగృహస్తులు నీటిని పట్టుకునేవారు క్రమేపీ వీధి కుళాయిలు ద్వారా నీటి సరఫరా ఆపేసారు. ఇంటి యజమానులు పంచాయతీ వారికిడబ్బుచెల్లించితమ ఇండ్లకు నీటి కుళాయిలు వేయించుకున్నారు. ఈ కుళాయి కనెక్షన్ ఇవ్వడానికి 2000 నుంచి 3000 రూపాయలు వాటర్ మన్లు వసూలు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం ఇంటి పన్నుతోపాటు నీటి పన్ను కూడా కట్టుతున్నారు అయితే నీట సరఫరా సక్రమంగా కావడం లేదు , ఓవర్ హెడ్ ట్యాంకులను ఆరు నెలలకు ఒకసారి కూడా వాటిని శుభ్రత చేయని కారణంగా నీటిలో క్రిములు చేరి అనారోగ్యం పాలవు తున్నారు. గతంలోఈవాటర్‌ట్యాంకులను నెలకు ఒకసారి ట్యాంకులను పరిశీలించి బ్లీచింగ్ వేసి శుభ్రం చేసేవారు. ప్రస్తుతం పాలకవర్గం గానీ కార్యదర్శి గానీ పట్టించుకోని కారణంగా పంచాయితీ నీటి సరఫరా పై నమ్మకం లేక పోవడంతో పట్టణంలో ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా నీటిని అమ్మే వారిపై ఆధారపడి ఉన్నారు. ట్యాంకర్ యజమాని ఒక బిందె నీరు 5 రూపాయలకు, ఫుల్ ట్యాంకర్ నీరు 1000 రూపాయలకు అమ్ముచున్నారు. ఇకనైనా పాలకవర్గంతో పాటు కార్యదర్శి కూడా చొరవ తీసుకొని రాత్రి వేళల్లో కాకుండాపగటిపూటవారానికిరెండుసార్లు అయినా త్రాగునీటి సరఫరా చేయాలనిఇంటి యజమానులు నీటి వాడకం దారులు కోరుతున్నారు.

## ఆరోగ్యమే ముద్దు – మాదకద్రవ్యాలు వద్దే వద్దు

– బిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాసా ముక్త్ భారత్




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** స్థానిక చారిత్రాత్మక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ దినం నాసా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం అవగాహన సదస్సు,అనంతరం విద్యార్థిర్యాలీనిర్వహించారు.కళాశాలఎన్.సి.సిసిటిఓడాక్టర్ జి.చిన్నా రెడ్డి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.శైలజల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఆనందరెడ్డిఅధ్యక్షతవహించారు.ఈసందర్భంగా ఆయన మాటా డుతూ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం అనేక అనర్ధాలకు దారితీస్తుందని,అందువలన విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీదేవి,డిగ్రీ అధ్యాపకులసంఘంరాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.రాఘవరెడ్డి, కళాశాల అధ్యాపకులు,డాక్టర్ డి.శ్రీనివాసులు తదితరులు విద్యార్థులకు మాదక ద్రవ్యాలవాడకంమానసిక శారీరక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని, తమ జీవితాన్నినాశనంచేస్తుందని,అందువల్లవిద్యార్థులు వాటి వినియోగానికిదూరంగాఉండాలని ఉద్బోధించారు.అనంతరం మాదకద్రవ్యాలు వద్దు–ఆరోగ్యమేముద్దుఅంటూ నినాదాలు చేస్తూ కళాశాల విద్యార్థులు పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో కళాశాల బోధనేతర సిబ్బంది,పెద్ద ఎత్తున విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాల మేరకు గుమ్మసముద్రంలో గ్రామసభ

– సమస్యలను మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ దృష్టికి తీసుకొచ్చిన ప్రజలు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని గుమ్మసముద్రం సచివాల యం డిజిటల్ అసిస్టెంట్ ప్రజలపై దాడి చేసిన విషయం తెలిసిందే. గుమ్మసముద్రం సచివాలయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రికార్డులు తారుమారు చేశా రని,అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజలు జిల్లా కలెక్టరుకి ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మదనపల్లె సబ్ కలెక్టర్‌మేఘ స్వరూప్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామసభ కార్యక్రమంలో సబ్ డివిజన్ జాయింట్ ఖాతాలో పీఎం సిట్టింగ్ 110 అర్జీలు వచ్చా యని,రెవెన్యూ అర్జీలు 30 దాకా వచ్చాయని తహసిల్దార్ ఏ.బావాజాన్ తెలిపారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామస్తులు అందజేసిన అర్జీలను పరిశీలించి వాటిని త్వరితగతినపరిష్కరించేందుకుకృషి చేస్తామని ఆయన వెల్లడించారు.ప్రజలకు ఏవైనా సమస్యలుఉంటే నేరుగా మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ బాలాజీ, విఆర్ఓ మల్లికార్జున, గ్రామ సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.

## విఆర్ఏ సమస్యలపై వీఆర్ఏల ధర్నా



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** రాజంపేట సబ్‌కలెక్టర్‌కార్యాలయము నందు సుండుపల్లి మండల అధ్యక్షులు నాగరాజా ఆధ్వర్యంలో వీఆర్ఏల సంఘం రాష్ట్ర కమిటీ సిఐటియు పిలుపుమేరకు బుధవారం రోజు వీఆర్ఏలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్ఏలుమాట్లాడుతూవీఆర్ఏలలో అటెండర్ పోస్టును, వాచ్మెన్,పోస్టును, వీఆర్వోల పోస్ట్, డ్రైవర్ పోస్ట్ ను నియమిస్తూ కనీసం ఇతను 26000 చేయాలని అలాగే నైట్ డ్యూటీ పనిని రద్దు చేయాలని అని తెలియ జేస్తూ రాజంపేట సబ్ కలెక్టర్ ఆఫీసర్ ఏవో శ్రీధర్‌కివినతిపత్రాన్నిఅందజేశారు. కార్యక్రమంలోవీఆర్ఏలు అల్లా బకాష్, రామచంద్ర, ఎస్‌రమణ,మల్లికార్జున,రెడ్డయ్య, శంకరయ్య, ప్రశాంత్,శివ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సౌమ్య నాథ స్వామి బ్రహ్మోత్సవాల పరిశీలన

**నందలూరు మేజర్ న్యూస్:** జూలై 5వ తేదీ నుండి ప్రారంభం కానున్న శ్రీ సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలోని ఏర్పాట్లపై పరిశీలన కోసం తిరుమలతిరుపతిదేవస్థానంజెఈఓ వీరబ్రహ్మం బుధవారం ఆలయాన్ని సందర్శించారు. జోనల్ ఆర్టీసీ మాజీ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు వీరబ్రహ్మం ను సన్మానించడం జరిగింది అనంతరం ఆలయం లోని పరిస్థితుల గురించి ఆయనకు క్షుణ్ణంగా వివరించారు ఇక్కడికి వస్తున్నటు వంటి భక్తులకు వసతుల కొరత ఉన్నాయని వాటి పైదృష్టిసారించాలనికోరారు.ఈ విషయాలపై సానుకూలంగాస్పందించినజేఈవో వీలైనంత త్వరలో తగిన సౌకర్యాలను భక్తులకు కల్పించేందుకు పై అధికారులతో మాట్లాడు తా మని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మార్కెట్ యార్డ్ ఎద్దల విజయ సాగర్ , టిడిపి మండల అధ్యక్షుడుజంగంశెట్టిసుబ్బయ్య, వాసు దేవయ్య,చక్రాలరామసుబ్బయ్య, నందలూరు పంచాయతీ సర్పంచ్ సుభాషిణి రాము, పల్లె సుబ్రమణ్యం, సాయినాథ్, వంశీ, వరదయ్య, మున్నయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమర్జెన్సీ సమయంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడిన యోధులను స్మరించుకునేందుకే రాజ్యాంగ హత్య దినం

– జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి – ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు పోలీసుల లాఠీ చార్జ్‌ను ఎదుర్కొన్నాం – నరేంద్ర,సంపత్ కుమార్




**రాయచోటి,మేజర్‌న్యూస్ :** ఎమర్జెన్సీ సమయంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడిన యోధులను స్మరించుకునేందుకే రాజ్యాంగ హత్య దినం జరుపుకుంటున్నామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. జూన్ 25, బుధవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో రాజ్యాంగ హత్య దినం ను నిర్వహించారు. 1975 జూన్ 25 న ఎమర్జెన్సీ విధించిన సమయంలో విద్యార్థులుగా ఉన్న నరేంద్ర మరియు సంపత్ కుమార్ లు మాట్లాడుతూ... ఎమర్జెన్సీ సమయంలో ప్రజల ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని వాటికి ప్రత్యక్ష సాక్షులు తామేనని పేర్కొన్నారు. పోలీసులు తమను కస్టడీలోకి తీసుకొని చాలా ఇబ్బందులకు గురి చేశారని వాటన్నిటిని ఎదుర్కొని దేశసేవ చేయగలిగామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 1975 జూన్ 25న ఎమర్జెన్సీ విధించిన నేపథ్యంలో భారత ప్రభుత్వం ఈ రోజును రాజ్యాంగ హత్యాదినంగా ప్రకటించింద న్నారు. 2025 జూన్ 25 నాటికి దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా రాజ్యాంగము మరియు దాని విలువలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లుగా పేర్కొన్నారు. భారతదేశంలో అత్యవసర పరిస్థితిని 1975 జూన్ 25న ప్రకటించి నేటికీ 50 సంవత్సరాలు ఎత్తైన సందర్భంగా దేశవ్యాప్తంగా రాజ్యాంగ హత్య దివస్ ను జరుపుకుంటున్నామన్నారు. ఈరోజు ముఖ్య ఉద్దేశం రాజ్యాంగ విలువలను ప్రజలకు తెలియజేసేందుకు అని రాజ్యాంగ విలువలను కాపాడు కోవడంలో ప్రజలందరూ వారికి ఇచ్చిన పాత్ర పోషించాల న్నారు. డిఆర్ఓ మధుసూదనరావు మాట్లాడుతూ.... 1975లో జరిగిన వివిధ సంఘటనల నేపథ్యంలో దేశ ప్రధాని నిమర్జెన్సీని విధించిందని అదే సమయంలో పెళ్లి కాని వారికి కూడా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారని ప్రజలు భయబ్రాంతులకు గురయ్యారని పేర్కొన్నారు. అటువంటి పరిస్థితుల నుండి రాజ్యాంగ విలువలను కాపాడు కొనడానికి ఎంతో మంది కృషి చేశారన్నారు. ఏ ఎస్ పి వెంకటాద్రి మాట్లాడుతూ తాను పిల్లవాడిగా ఉన్నప్పుడు విధించిన ఎమర్జెన్సీ సమయంలో తాను పల్లె ప్రాంతంలో నివసించే వాడినని తమకు ఎమర్జెన్సీ గురించి తెలియదని కొంతకాలానికి చదువుకునే సమయంలో దాని గురించి తెలుసుకున్నానని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ నీ ఎదుర్కొని రాజ్యాంగవిలువలనుకాపాడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులుసాయిలోకేష్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి ఎంతో అద్భుతమైన రాజ్యాంగ నిరూపించారని, మన రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగం అన్నారు. 1975 జూన్ 25న రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి అప్పటి ప్రధాన మంత్రిఇందిరాగాంధీతనస్వార్థం కోసం భారతదేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ ప్రకటించింది అన్నారు. 1977 మార్చి 21న ఎమర్జెన్సీ ఎత్తివేయడం జరిగిందని దాదాపు రెండు సంవత్సరాలు ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జూన్ 25 1975 భారతదేశ చరిత్రలో ఒక చీకటి రోజు అన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ విలువలను కాపాడు కోవడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈసందర్భంగాజనసేన పార్టీ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాజ్యాంగానికి ఎంతో విలువ ఇచ్చారని రాజ్యాంగ విలువలను కాపాడుకునేందుకే రాజకీయాల్లోకి వచ్చారని పేర్కొన్నారు. ఆయన అడుగుజాడల్లోనే నడిచి రాజ్యాంగవిలువలనుకాపాడుకుంటామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూధన రావు, రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, జనసేన పార్టీ నాయకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తే ఉపాధ్యాయుల ప్రధాన లక్ష్యం

– పూర్వ ప్రధానోపాధ్యాయురాలు శారద



**కలికిరి మేజర్ న్యూస్:** విద్యార్థుల భవిష్యత్తే ప్రధాన లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేస్తారని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయురాలు శారద అన్నారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు డాక్టర్‌వి జి నటరాజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఎం శారద ఉపాధ్యాయులు, లోకేశ్వరి అమ్మ, ఖాదర్ వలీ, కుమారి భారతి, పల్లవి, పిటి మాస్టర్ ఆర్గమం తిలక్ లను శాలువలతో సన్మానిం చారు. అనంతరం పూర్వ ప్రధానోపాధ్యాయురాలు శారద మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి స్కూలుకు మరియు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకుమంచి పేరుతేవాలనిఆశించివారుమెరుగైన భవిష్యత్తు కొరకు మా వంతు కృషి చేశామని, అందులో భాగంగాపాఠశాలను నాడు నేడు కార్యక్రమం క్రింద ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ప్రధానోపాధ్యాయులు నటరాజన్ మాట్లాడుతూ బదిలీ ఉద్యోగాలు బదిలీపై వెళ్లడం సర్వసాధారణమే అని ఎక్కడున్నా విద్యార్థులుభవిష్యత్తులక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయడంగర్వించదగ్గవిషయమని అన్నాడు. కార్యక్రమం లో పాఠశాల విద్యా కమిటీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట : గుత్తికొండ త్యాగరాజు



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని దేవులచెరువుగ్రామపంచాయతీలోనిగ్రామసచివాలయం వద్ద బుధవారం తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు వేరుశనగ విత్తన కాయల బస్తాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా గుత్తికొండ త్యాగరాజు మాట్లాడుతూ రైతన్నలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. రైతులను అన్ని విధాల ప్రభుత్వంఆదుకుంటుందన్నారు. సబ్సిడీలోవేరుశనగ విత్తన కాయలను సరఫరా చేస్తుండడం. రైతులు పంట సాగు చేసుకునేందుకు రైతు భరోసా నిధులను కూడా త్వరలో విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శివారెడ్డి, రషీద్, శ్రీనివాసులు ఎర్రం రెడ్డి, రాము వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిరంకుశ పాలన ఎమర్జెన్సీ (చీకటి రోజులకు) 50ఏళ్లు




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** సంవిధాన్ హత్యా దివస్ (1975 వ సంవత్సరంలో కాంగ్రెస్ నిరంకుశ పరిపాలనలో విధించిన ఎమర్జెన్సీ, చీకటి రోజు) సందర్భంగా రైల్వే కోడూరు మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమం నియోజకవర్గ కన్వీనర్ గడ్డం చంగల్‌రాజు అధ్యక్షతన, మండల అధ్యక్షులు సాయం శ్రీధర్ కిసాన్ మోర్చా జిల్లా అధ్య క్షులు జయప్రకాష్ నారాయణ వర్మ, ఎమర్జెన్సీ బ్లాక్ డే అభియాన్ కోకన్వీనర్ రామ సుబ్బారెడ్డి 11 సంవత్సరాల సుపరిపాలన కో కన్వీనర్ తోట శ్రీనివాసులు జిల్లామాజీ ఉపాధ్యక్షుడు వాకచర్ల సుబ్బారావు , ప్రధాన కార్యదర్శులు కాళప్ప గారి రాము,కుప్పాల కిరణ్ మహిళా నాయకురాలు జ్యోతి మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా వక్తలు మాట్లాడుతూ 77 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో 1975 వ సంవత్సరంలో జూన్ 25 వ తేదీ కాంగ్రెస్ పాలనలోఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ, చీకటి రోజులు గురించి గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు,తన పదవీ కాంక్ష కోసం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా, ప్రతిపక్షాలగొంతునొక్కి,యావత్ భారత దేశాన్నిరాష్ట్రపతిపాలన దిశగా, దేశమంతటా ఆర్మీచేతిలోకితీసుకుని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా ఆమె నిర్ణయానికి అడ్డుచెప్పినవారిని కటకటాల పాలు చేసి, ప్రజాస్వామ్య స్ఫూర్తిని తుంగలో తొక్కిన విధానాన్ని విధ్యార్థులకు వివరించారు . ప్రజాస్వామ్యంలో ప్రజల నిర్ణయము శిరోధార్యం అని, అలాకాకుండా నిరంకుశంగా వ్యవహరించే వారికి ఇందిరమ్మ కు పట్టిన గతే పడుతుంది అని వక్తలు తెలియజేశారు.



## పౌరసరఫరాల సిహెచ్ డిటీగా సుబ్బయ్య..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** పౌర సరఫరాల సిహెచ్ డీటీగా సుబ్బయ్య బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఈయన బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ ఆ పని చేస్తున్న సిహెచ్ డిటి వెంకటరెడ్డి లక్కిరెడ్డిపల్లి మండలానికిబదిలీపైవెళ్లారు. ఈ సందర్భంగా నూతన డిటి సుబ్బయ్య మాట్లాడుతూ ములకలచెరువు, పెద్దతిప్ప సముద్రం, బి.కొత్తకోట మండలాలలో పౌర సరఫరాల డిటిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న చౌక దుకాణాలలో రేషన్ కార్డుదారులందరికీ ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులను సక్రమంగా అందేలా చూస్తానన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ములకలచెరువు మండలంలోని రేషన్ షాప్ డీలర్లతో సమావేశం నిర్వహిం చారు. ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు చౌక దుకాణాలలో రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం అందించే నిత్యవసర సరుకులను సరఫరా చేయాలని తెలిపారు. అదేవిధంగా 26వ తేదీ నుండి 30 వరకు 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి సరుకులు సరఫరా చేయాలని తెలిపారు. చౌక దుకాణాలు వద్ద లైసెన్సు, స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సరఫరా లో తూకాలు తక్కువ కాకుండా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీలర్లు గోపాల్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

**విలేఖరులు కావలెను**

**18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.**

**నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.**

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్**

**8897594213, 9515583664**